www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 27 జూన్ 2023 5 తూర్పుగోదావరి



నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి-నిడదవోలు



రికార్డులు పరిశీలిస్తున్న కొవ్వూరు డిఎస్పి వర్మ

కొవ్వూరు డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు డిఎస్పి వివిఎస్ఎన్.వర్మ తెలిపారు. సోమవారం నిడదవోలు పట్టణ పోలీస్‌స్టేషన్లో 2023 పోలీస్ వార్షిక తనిఖీలు నిర్వహించారు. వర్మ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వివిధ కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వరరావు, నిడదవోలు టౌన్ ఎస్ఐ పి.నాగరాజు, ఎస్ఐలు పి.కోటేశ్వరరావు, వెంకట్రావు, రాజేంద్రప్రసాద్, రైటర్ చింతరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

యువ న్యాయవాదుల కోసం 'వైఎస్ఆర్ లా నేస్తం'

- కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎంపీ మార్గాని భరత్ రామ్
- లబ్దిదారులకు చెక్కు అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నూతనంగా న్యాయవాద వత్తిలో ప్రవేశించే యువ న్యాయవాదులకు వత్తిలో స్థిరపడేందుకు వీలుగా మూడేళ్ల పాటు నెలకు రూ. 5వేల చొప్పున వైఎస్ఆర్ లా నేస్తం"తో ఆర్థిక చేయూతను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని ఎంపి మార్గాని భరత్‌రామ్, డాక్టర్ కె.మాధవీలత అన్నారు. సోమవారం ఉదయం సిఎం జగన్ క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో వైఎస్ఆర్ లా నేస్తం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరం నుంచి జిల్లాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎంపీ భరత్ రామ్, జెడ్పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు పాల్గొన్నారు. అనంతరం చెక్కును లబ్ధిదారులకు అందచేశారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం అడ్వకేట్ జనరల్ ఆధ్వర్యంలో లా ఫైనాన్స్ సెక్రటరీలు సభ్యులుగా రూ.100 కోట్లతో "అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్" ను ఏర్పాటు చేసిందన్నారు. కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ న్యాయవాదిగా నమోదు చేసుకున్న యువ న్యాయవాదులకు ప్రతి నెలా రూ.5 వేల చొప్పున మూడేళ్ల పాటు ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ విడతలో భాగంగా జిల్లాలోని 133 మంది న్యాయ వాదులు 5 నెలలకు రూ. 33.25 లక్షల సాయం జమ చేశారన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి ఎమ్.సందీప్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పిఎస్.రమేష్, జిల్లా రవాణా అధికారి జివి.కృష్ణారావు, డిఐఒ బి.వేంకటేశ్వర రావు, సిపిఒ ఎ.ముఖలింగం, పలువురు న్యాయవాదులు తదితరులుపాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎంపీ మార్గాని భరత్‌రామ్ తదితరులు

కనీస వేతనం కోసం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కనీస వేతనం అమలు చేయాలని నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు సోమవారం కలెక్టరేట్ వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ఎన్‌హెచ్‌ఎం జెఎసి చైర్మన్ డి.దయామణి మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, మినిమం టైం స్కేలు అమలు చేస్తామని, అర్హత ప్రమాణాలు ఆధారంగా వీలైంత ఎక్కువ మంది ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని జగన్ హామీ ఇచ్చారన్నారు. కాని నేటికీ ఆ హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటం ఫలితంగా 2002 ఆగస్టు 16న వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరిపారన్నారు. జిఒ 60 ప్రకారం వేతనాలు పెంచుతూ ఆదేశాలు ఇచ్చారన్నారు. తొమ్మిది రోజుల తర్వాత వేతనాలు తగ్గిస్తూ జిఒ 64 ఇచ్చి ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు మోసం చేశారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 26న డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద, జూలై 3న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమలు నిర్వహిస్తామన్నారు. జూలై 10న సామూహికంగా చలో తాడేపల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు పెద్దయెత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కల్పించుకుని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆమె కోరారు. లేకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ నిరసనకు కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు వెంకటలక్ష్మి, స్పందన, రమాదేవి, వరలక్ష్మి, శిరీష, ప్రవీణ, యశోద, దీప్తి, బంగారు తల్లి, సత్యవతి, లింగమ్మ, కాంటేశ్వరి, సంధ్యదేవి, వై.లక్ష్మి, సిహెచ్.లక్ష్మి, సెకండ్ ఎఎన్ఎంలు రాజ్యలక్ష్మి, రజిని తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

అర్జీల పరిష్కారం వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జగనన్న సురక్ష నమోదు ప్రక్రియ, స్పందన, జెకెసి అర్జీల పరిష్కారం నాణ్యతతో కూడిన పనితీరు చూపాలని మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి స్పందన అర్జీలు స్వీకరించారు. దినేష్ కుమార్ మాట్లాడుతూ, జగనన్న సురక్ష కింద ఇంటింటా సర్వే నిర్వహించే క్రమంలో ఆయా వాలంటీర్లతో పాటు సచివాలయ వార్డు కార్యదర్శులు ఖచ్చితంగా హాజరవ్వాలని ఆదేశించారు. సోమవారం స్పందన లో 19 అర్జీలు రావడం జరిగిందని, వాటిని సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎడిసి ఎం. సత్య వేణి, ఎస్ఇ జి.పాండురంగ రావు, సిటీ ప్లానర్ వైబిఆర్.చంద్రబోస్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరించిన ఆర్‌డిఒ

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే నాణ్యతతో కూడి పరిష్కరించాలని ఆర్‌డిఒ ఎ. చైత్రవర్షిణి అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన లో పాల్గొని ప్రజల నుంచి అర్జీల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ భూఅక్రమణ, రేషన్ కార్డ్స్, తాగునీరు, సర్వే తదితర అంశాలకు సంబంధిచి ఏడుగురు నుంచి అర్జీలను స్వీకరించా మన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం స్పందన, జేకేసి, ఇప్పుడు జగనన్న సురక్ష ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కార్యాలయ పరిపాలన అధికారి జిఎల్ఎస్. దేవి, మునిసిపల్ కార్పొరేషన్, డివిజనల్ పంచాయతీ అధికారి, సివిల్ సప్లైస్, బిసి వెల్ఫేర్, హౌసింగ్, ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూఎస్, ఫైర్, సాంఘిక సంక్షేమ, వైద్య, ఆరోగ్య, లేబర్, పశుసంవర్ధక, పరిశ్రమలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ కె.దినేష్‌కుమార్

బాధితులకు సాయం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం కుమ్మరి పేటలో ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా ఇళ్లు కూలిపోయాయి. బాధితులకు ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, గోకవరం మండల సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్ చేతులమీదుగా బియ్యం కూరగాయలు కందిపప్పు, నిత్యవసర వస్తువులు సోమవారం అందజేశారు,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు బాధితులకు వచ్చే విధంగా కషిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్ రాంప్రసాద్ ఏసురత్నం శేషు కార్యదర్శి శ్రీనివాస్ అబ్రహం వీఆర్వో పాల్గొన్నారు.

సమస్యలపై అంగనావాడీల పోరుయాత్ర

ప్రజాశక్తి-కడియం

అంగన్‌వాడీలకు సిఎం జగన్ ఇచ్చిన హామీలు అమలుచేయాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, అధికార, రాజకీయ వేధింపులు ఆపాలని, సమస్యలు పరిష్కరానికే పోరుయాత్ర ప్రారంభ సభలో వక్తలు అన్నారు. సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(సిఐటియు) తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడియం దేవిచౌక్ సెంటర్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి జెండా ఊపి యాత్ర ప్రారంభించారు. అంతకముందు జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.రాజులోవ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన హామీని అమలు చేసి ముఖ్యమంత్రి నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించమని ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్తున్న వారిని మహిళలని చూడకుండా అర్ధరాత్రి సైతం అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. సిఎం జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.బేబీ రాణి మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంతో కూడిన మేటర్నరీ లీవ్ ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ నివ్వాలని, అధికార రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపూర్ణ, రాజానగరం ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎం.మార్త, కార్యదర్శి వై. సుజాత,సెక్టర్ లీడర్లు డి.వెంకట లక్ష్మి, కె.ఏడుకొండలు, పి.సుజాత, మేరీ, యు.సత్యతి, సిహెచ్.చంద్ర కళ, డి.చంటి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడీల పోరుయాత్ర

ప్రక్కిలంకలో వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రతి వాలంటీర్ ప్రజలకు ప్రభుత్వ సేవలను అంది ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అన్నారు. మండలంలోని ప్రక్కిలంక గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ యాళ్ల స్వప్న అధ్యక్షతన సోమవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వప్న ఇర్లపాటి మౌనికకు వజ్ర, ఉదయభానుకు రత్న, మిగిలిన 16 మంది వాలంటీర్లకు మిత్ర అవార్డులతో పాటు నగదును సర్పంచ్ స్వప్న అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు యాళ్ళ బాబురావు, గ్రామ ఉపసర్పంచ్ విత్తం నాని, బిసి సెల్ నాయకులు ఎం.పోసి బాబు తదితర నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు జ్యోతుల పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రంప ఎర్రంపాలెం కామరాజుపేట గ్రామాలలో ఇటీవల పలువురు మృతి చెందారు. మృతుల కుటుంబాలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ క్లస్టర్ ఇంచార్జి కన్నబాబు ఉంగరాల రాము, ఆడపా భరత్ బాబు సర్పంచ్ అడబా వెంకటరావు, ఉంగరాల గణేష్, సాలపు నలమహారాజు, బాదంపూడి ప్రకాష్ సత్యం పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లాలో అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ప్రముఖులు, అధి కారులు పలు కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివరాలు ఇవి..

రాజమహేంద్రవరం కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి ఆదేశాల మేరకు కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ బి.అనూరాధ సూర్య కుమారి, ఎన్ఎస్ఎస్ అధికారినులు ఎమ్.కాస్మాపి. శ్రీదేవి, కె.వీరలక్ష్మి మరియు సభ్యులు వివిధ కాలేజీల విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ ఎస్పి, ఎస్ఇబి పిట్టా.సోమశేఖర్, డిఎస్‌పి ఎం.రాంబాబు తదితరులు అవగాహన కలిగించారు. తదినంతరం కళాశాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం వన్ టౌన్ సిఐ లక్ష్మణరావు, కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ బి.అనురాధ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల యూత్ రెడ్ క్రాస్ మరియు ఎన్ఎస్ఎస్, ఐక్యుఎసి, టీమ్ వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి అభినందించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి విద్యార్థులతో మాట్లాడారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జోన్ డిఎస్‌పి కె.జయపాల్ మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులనైనా 14500 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ పి.ఎస్.శాస్త్రి, న్యాయవాది జి. అనంత రావు , 3 టౌన్ సి.ఐ. జి.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ ధవలేశ్వరంలోని స్థానిక బ్యారేజ్ సెంటర్ వద్ద వివేకానందా ఐటిఐ విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఎస్‌పి సౌత్ జోన్ కె.శ్రీనివాసులు, సిఐ కె.మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు రూరల్ మాదకద్రవ్యాలను కలిగి ఉంటే శిక్షలు కఠినంగా ఉంటాయని కొవ్వూరు రెండవ అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి .సాయి కష్ణ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొవ్వూరు లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ న్యాయవాదులు యాదాటి ప్రకాష్ రావు, విఆర్‌వి.ప్రసాద్ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. యువత మాదరిద్రవ్యాలకు దూరంగా ఉండాలని అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని కొవ్వూరు డిఎస్‌పి వివిఎస్ఎన్ వర్మ పిలుపునిచ్చారు. యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా కొవ్వూరు పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు అనంతరం విజయవిహార్ సెంటర్లో మానవహారం నిర్వహించి మాట్లాడారు. కొవ్వూరు పట్టణ సీఐ జగదీష్ బాబు, ఎస్ఐలు దుర్గాప్రసాద్ నాగభూషణం ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **కడియం** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం కడియంలో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. కడియం సిఐ పివిజి.తిలక్, ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భ ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని, స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం-కావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు వారణాశి విశ్వప్రసాద్, పాఠశాల పిడీ స్వామి తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం** మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై గోపాలపురంలో విద్యార్థులతో భారీ మానవహారం, ర్యాలీ నిర్వహించారు. సోమవారం గోపాలపురంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ సిఐ డి. సుధా ఆదేశాల మేరకు గోపాలపురం ఎస్ఐ కె.రామకష్ణ, ఎస్ఇబి ఎస్ఐ సుధీర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



గోపాలపురంలో మానవహారం



సన్మానం పొందిన ఉపాధ్యాయులతో దుర్గారావు

మెరుగైన విద్యాబోధన చేయాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి


బదిలీల్లో ఇతర ప్రదేశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించే విధంగా విద్యా బోధన చేయడంతో పాటు ఉపాధ్యాయ సంఘ బలోపేతానికి కషి చేయాలని ఎపిటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు అన్నారు. తాళ్లపూడి మండలం నుండి వేరే ప్రదేశాలకు బదిలీ మరియు పదోన్నతి పై వెళ్లిన ఎపిటిఎఫ్ శాఖ కార్యవర్గ ఉపాధ్యాయులను ఎపిటిఎఫ్ మండల శాఖ సోమవారం సత్కరించింది. ప్రక్కిలంక మెయిన్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుర్గారావు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ నాయకులు షేక్ జానీ మాట్లాడుతూ మిగతా మండలాల ఎపిటిఎఫ్ శాఖలు తాళ్లపూడి మండల శాఖ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.సుభాకర్, ఎం.శోభన్ బాబు, జె.నాగరత్నాలు, వై.శ్యామలత, మిద్దె శ్రీనివాసులతో పాటు జిల్లా శాఖ అధ్యక్షులు దుర్గారావును మండల శాఖ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రఘువీర శాస్త్రి, కనకదుర్గ, శేషాభాయమ్మ, శంకరం, రాజారత్నం, రాజశేఖర్, జానీ, సలీం తదితరులు ఉన్నారు.

రీసర్వే పనులు సక్రమంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-రాజానగరం

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ రీసర్వే ప్రక్రియను సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో సర్వే అండ్ ల్యాండ్ పై సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులకు వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పై ఏర్పాటు చేసిన రెండవ విడత జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఆర్ఎస్ఆర్, భూ హక్కు పత్రాలను పునరుద్ధరింప చేసి హక్కుదారులకు పత్రాలను పారదర్శకంగా అందచేస్తున్న తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా రీసర్వే పనులు చేపట్టేందుకు రెండవ దశ శిక్షణను ఈ రోజు నిర్వహిస్తున్నా మన్నారు. జగనన్న భూ హక్కు, భూ రక్షా పథకం కింద నిర్వహిస్తున్న సర్వే ను పూర్తి పారదృకతతో, జవాబుదారీ తనం తో చేపట్టే బాధ్యతతో అమలు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములకు సంబంధించి మార్గదర్శకాల మేరకు ఖచ్చితంగా పాటించాలన్నారు. దీనిలో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న భూ సర్వే పనులను ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కూడి చేపట్టాలన్నారు. తొలి దశలో గుర్తించిన వ్యవస్థీకరణ లోపాలను, భవిష్యత్తులో చేపట్టే సర్వే కు ఉపయోగపడే అంశాలను శిక్షణా తరగతుల్లో చర్చించడం ద్వారా మరింత సమర్ధవంతంగా పూర్తి చేయగలమన్నారు. జిల్లా పరిధిలో ఉన్న 272 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే చేపట్టడం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకుని సర్వే పూర్తి చెయ్యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహం, ఆర్‌డిఒలు ఏ.చైత్రవర్షిణి, ఎస్.మల్లిబాబు, టూరిజం ప్రాంతీయ సంచాలకులు వి. స్వామినాయుడు, ఏడి సర్వే అధికారి పి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



జాతీయ విద్యుత్ భద్రత అవగాహనా వారోత్సవాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి సోమవారం నుంచి వచ్చే నెల 2.07.2023 వరకు జాతీయ విద్యుత్ భద్రతా అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భముగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఎపిఇపిడిసియల్ సెక్షన్ ఆఫీస్‌ల నందు, సబ్‌స్టేషన్ ల వద్ద, సబ్ డివిజన్ కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాల నందు భద్రతా అవగాహన సదస్సులు నిర్వహించునట్లు ఎపిఇపిడిసియల్ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ టివిఎస్‌యెన్.మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జగనన్న సురక్ష పై అవగాహన

ప్రజాశక్తి-గోకవరం



మాట్లాడుతున్న రమేష్

కొత్తపల్లి సచివాలయం నందు ఎంఎల్ఒ వీరబాబు అధ్యక్షతన జగనన్న సురక్ష పై సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, వాలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదన్నారు. సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వాలంటీర్లు ప్రజలు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎంఇఒలకు అభినందనలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి మండల విద్యాశాఖ అధికారులుగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన వై.సత్య నారాయణ, నెహ్రూజీ లను వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు కవల వెంకట్రావు వర్కింగ్ ప్రెసిడెంట్ గొంతి సతీష్, మండల శాఖ అధ్యక్షురాలు జెడి సునీత తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు కృషి

ప్రజాశక్తి-చాగల్లు

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందజేసేందుకు సిఎం జగన్ చేస్తున్న కషిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. చాగల్లు గ్రామపంచాయతీ వద్ద ఆమె సోమవారం రాత్రి జగనన్న జలజీవన్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చాగల్లు మండలానికి రూ. 3 కోట్ల 91 లక్షలు నిధులు మొదటి దఫాగా మంజూరైనట్ల తెలిపారు ఎంపిపి మట్టా వీరాస్వామి, గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్.ముప్పవరం గ్రామంలో నిర్మించిన ఆర్‌బికెను మంత్రి ప్రారంభించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పిడి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కొవ్వూరురూరల్** మండలంలోనిఆరికరేవుల గ్రామంలో సోమవారం మంత్రి విస్తతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఆందోళన

ప్రజాశక్తి-దేవరపల్లి

తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని దేవరపల్లి మండలం కొండగూడెం గ్రామస్తులు సోమవారం ఆందోళనకు దిగారు. ఖాళీ బిందెలతో 200 మంది మహిళలు పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ రెండు నెలలుగా తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



వరినాట్లు వేస్తున్న దృశ్యం

ముమ్మరంగా వరి నాట్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

మండలంలో సోమవారం నుండి వరి నాట్లు ప్రారంభమైనట్లు మండల వ్యవసాయ అధికారి ఎం.విశ్వాసరావు తెలిపారు. ఖరీఫ్‌కు సంబంధించి మోర్త కు చెందిన తాళం పోతురాజు అనే రైతు పొలంలో ఆయన స్వయంగా పాల్గొని, వరి నాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మండలంలోని ప్రతీ గ్రామాల్లో నాట్లు జరుగుతాయన్నారు. ఈ సీజన్ జూలై నెల మొదటి వారంలో ఈ -కర్షక్ ఈ పంట నమోదు కార్యక్రమం ప్రారంభ మవుతుందని, దీనిని ప్రతీ రైతు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. మోర్తలో ఎంటియు-7029 స్వర్ణ రకంతో నాట్లు ప్రారంభమ య్యాయని తెలిపారు.

నేరాలు ఘోరాలు

సారా కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన దాడుల్లో సారా కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సారా కేసులకు సంబంధించి ఏడుగురిని బైండోవర్ చేసి తహశీల్దార్ కోర్టులో హాజరు పరిచామన్నారు. అలాగే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణా దినోత్సవం సందర్భంగా ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్యచౌదరి, ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మామిడాడలో సారా అమ్మకాలు జరుపుతున్నట్లు జగ్గంపేట పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దెయ్యాల వీరరాఘవులును అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 100 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి గోపాలపురం

ప్రమాదవశాత్తు అదుపుతప్పి ద్విచక్ర వాహనం పై నుంచి పడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి సోమవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామానికి చెందిన టేకుమూడి ప్రసాద్(48) వృత్తి రీత్యా ఫ్యాన్సీ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 12వ తేదీ రాత్రి 9:30 గంటలకు గోపాలపురంలో సెల్‌ఫోన్ రిపేరు కోసం వెళ్లాడు. అనంతరం అర్ధరాత్రి సమయంలో తిరిగి ఇంటికి బయలు దేరాడు. గోపాలపురం శివారు టొబాకో బోర్డు సమీపంలో వచ్చేసరికి ముందు వెళుతున్న వ్యానును ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేశారు.

ఆన్‌లైన్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ఆన్‌లైన్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జగ్గంపేట ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ అన్నారు. కాండ్రేగులలో సోమవారం ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్‌పి ఆదేశాలతో ఈ సదస్సు నిర్వహించామన్నారు. ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ పే /గూగుల్ పే ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. క్యుఆర్ కోడ్ స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయనే మోసపూరిత ప్రకటనలు నమ్మరాదన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పరాదన్నారు. గంజాయి, సారా అమ్మకాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల ప్రెసిడెంట్ బోదిరెడ్డి చక్రరావు లింగం అంజిబాబు, గ్రామ పెద్దలు వరుపుల సూరిబాబు, రామాశెట్టి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు మండలంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలిత చెప్పారు. సోమవారం మండలంలోని పి.బి.దేవం -1 గ్రామ సచివాలయ పరిధిలో చేపట్టే సురక్ష కార్యక్రమంపై నిర్వహిస్తున్న వలంటీర్ల సర్వేను ప్రారంభించారు. సర్వేను ఎంపిడిఒ పర్యవేక్షించి పలు సూచనలు ఇచ్చారు. సచివాలయం పరిధిలో అందరికీ అన్నీ సర్వీసులు అందేలా వాలంటీర్స్ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్డీ కె. హరికష్ణ సత్య రెడ్డి, వలంటీరులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి అభివృద్ధికి కృషి : ఏడుకొండలు

ప్రజాశక్తి-గోకవరం

ఇటికాయలపల్లి గ్రామానికి చెందిన గుల్లా ఏడుకొండలకు ఇటీవల వైసిపి ఎస్‌సి సెల్ జోనల్ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏడుకొండలు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు మచ్చ మోహన్, ఇచ్చిన కిరణ్ కుమార్, కురాకుల సుమంగళి, మడతల రమేష్, గోలి చిన్ని పత్తి రమేష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు సెయింట్ జోసెఫ్ విద్యార్థులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మోడ్రన్ పెంటాతలాన్ జాతీయ స్థాయి పోటీలకు జార్జిపేట ఎంఎల్‌కె నగర్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ఈ నెల 24న కాకినాడ డిఎస్ఎ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి 6వ మోడ్రన్ పెంటాతలాన్ లేజర్ రన్ ఛాంపియన్‌షిప్-2023లో 17 మంది విద్యార్థులు పాల్గొనగా ఏడుగురు జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా అండర్-11 కేటగిరీలో పి.రాజ్‌తరుణ్, అండర్-13 కేటగిరీలో జె.చైతన్య, పి.సాత్విక్, పి.లక్ష్మిత్, అండర్-17 కేటగిరీలో పి.అమృత, ఎస్.అలేఖ్య, ఎం.శ్యామల ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాటు, ఆటల పోటీల్లో పాల్గొన్న 17 మంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మేరీ గ్రేస్, వ్యాయామ ఉపాధ్యాయులు సూర్య పాల్, సహచర ఉపాధ్యాయులు మరియారాణి, శ్యామల, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ



ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న గంగాసూరిబాబు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక సుందరయ్యభవన్ నుంచి ధర్నా చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. పాఠ్యపుస్తకలు వెంటనే అందించాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని, అన్ని కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని నినదించారు. ధర్నాను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే పాఠ్య పుస్తకాలు అందించాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిలాల్లో పిఆర్ ఒకేషనల్ కాలేజీకి, గొల్లప్రోలు జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలన్నారు. వేలంగి జూనియర్ కళాశాలకు ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అనుమతి లేని కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నూతనంగా అప్‌గ్రేడ్ అయిన జూనియర్ కళాశాలలో అధ్యాపకులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వరహాలు, దినేష్ కుమార్, శ్రీకాంత్, సిద్ధు, అరుణ్ కుమార్, సతీష్ కుమార్, గోపాల్, రవీంద్ర, సంజయ్, లోవరాజు, సురేష్, కృప, సాహిత్,వాసు, పావని, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష నిర్వహణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జగనన్న సురక్ష, ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణ పనుల పురోగతి, ఇతర అంశాలపై జెసి ఇలాక్కియాతో కలిసి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1న జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించే క్యాంపులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవల వివరాలను సేకరించి వెంటనే టోకెన్ నెంబర్ జారీ చేయాలన్నారు.క్యాంపు నిర్వాణ రోజు ప్రజలకు జననం, మరణం, వివాహం, కులం, ఆదాయం, కౌలు రైతు ఇతర ధ్రువీకరణ పత్రాలను అందజేసేందుకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకుగాను అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు. అదేవిధంగా సచివాలయాలు, ఆర్‌బికెలు, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు సంబంధించి వారంవారం స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. రూఫ్ లెవెల్ వరకు పనులు పూర్తయిన భవనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ జడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి, సిపిఒ పి.త్రినాథ్, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌ఇఒలు ఇతర ఇంజినీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

పెద్దాపురం : మండలంలోని వడ్లమూరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు ఆధ్వర్యంలో మండల అధికారి సందీప్ అధ్యక్షతన జగనన్న సురక్షపై వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ, ఉండమట్ల గంగాధర్, రాణి, విఆర్ఒ అక్షయ్, వార్డు సభ్యులు వి.చిన్నారావు, అల్లాడి గంగాధర్, గొల్లపల్లి దొరబ్బాయి, కన్వీనర్లు ఇజ్జిన శిరీష, కలగపూడి అనూష, దంగేటి గాయత్రీ దేవి, అల్లు శాంతి కుమారి, జంపా ఆశాజ్యోతి, గెద్దాడ బోసు, సబ్బినీడి లోవరాజు, గంటా శ్రీను,షేక్ రెహ్మాన్, ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న వల్లు రాజబాబు

విద్యుత్తు బిల్లులు కట్టలేం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ బిల్లులు బిల్లులు కట్టలేమంటూ చేదువాడ మహిళలు సిపిఎం నాయకులు వద్ద మొరపెట్టుకున్నారు. చేదువాడలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, మండల నాయకులు వల్లు రాజబాబు పర్యటించారు. విద్యుత్ బిల్లులపై మహిళలను ఆరా తీశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ గ్రామంలో సుమారుగా 30 మంది పైబడి కరెంట్ బిల్లులు పరిశీలించగా అందరి బిల్లులు రెట్టింపు అయ్యాయన్నారు. గతంలో 200 వచ్చిన కరెంట్ బిల్లు రూ.400 వచ్చిందని, అలాగే రూ.600 వచ్చిన బిల్లు వెయ్యి రూపాయలు దాటి వచ్చిందన్నారు. ఇందులో సుమారుగా ఆరు రకాల ఛార్జీల పేర రూ.150 వస్తుందన్నారు. రూ.వేయి బిల్లులో రూ.200పైబడి ఛార్జీలు ఉన్నాయన్నారు. రెండు ఫ్యాన్లు, రెండు లైట్లు ఉన్న ఇంటికీ రూ.2వేలబిల్లు వచ్చిందన్నారు. కేంద్రం పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఛార్జీలను పెంచేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల పేదలపై పెనుభారం పడుతుందన్నారు. భవిష్యత్తులో స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇదే జరిగితే రీఛార్జ్ చేయించుకుంటేనే ఇంట్లో కరెంటు ఉంటుందన్నారు. కరెంట్ బిల్లుల సమస్యపై అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీయాలన్నారు. వెంటనే విద్యుత్ భారాలు తగ్గించాలన్నారు. లేకుంటే పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.భూచక్రం, సిహెచ్.సూర్యనారాయణ, వి.సత్యనారాయణ మహిళలు పాల్గొన్నారు.



చినరాజప్పను పరామర్శిస్తున్న పలువురు నాయకులు

ఎంఎల్ఎ రాజప్పకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్, కాకినాడ కార్పొరేషన్

టిడిపి బస్సు యాత్ర ప్రచార సభ వేదిక కూలడంతో స్వల్పంగా గాయపడిన పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను సోమవారం కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పరామర్శించారు. మండలంలోని అచ్చంపేట ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో రాజప్పను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పట్టణ, మండల పరిధిలో పలు ప్రాంతాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రాజప్పను కలసి పరామర్శించారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ రాజప్పను పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు నవీన్ వెంట, టిడిపి అమలాపురం పార్లమెంటు ఇన్‌ఛార్జి గంటి హరీష్‌మాథుర్, కాకినాడ రూరల్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాహిత కార్యక్రమాలు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

శాశ్వత భవనాల నిర్మాణంతో పాటు పలు సేవా కార్యక్రమాలను వేగవంతం చేయాలని లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ పిలుపునిచ్చారు. కాకినాడ లయన్స్ క్లబ్ హాల్‌లో లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ ఎనిమిది లయన్స్ క్లబ్‌ల నూతన కార్యవర్గాలతో ఆది వారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బాలకష్ణ మాట్లాడారు. కాకినాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా వి.రామసుబ్రహ్మణ్యం, పుష్కర్ క్లబ్‌కు పివిఆర్.గాంధీ, గోల్డెన్ జూబీ క్లబ్‌కు ఎన్.సుధాకర్‌గుప్త, సఖి క్లబ్‌కు రత్నమాల, మనం క్లబ్‌కు కె.సుజాత, స్టార్స్ క్లబ్‌కు జి.ఓంనమశ్శివాయ, లయన్స్ క్లబ్‌కు సరిత, వారి కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథి పూర్వపు జిల్లా గవర్నర్ విశ్వేశ్వరరావు హాజరయ్యారు.



వినతిపత్రం అందిస్తున్న టేకుమూడి ఈశ్వరరావు తదితరులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి -కరప

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని స్పందనలో ఎంపిడిఒ కె.అప్పారావుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడారు. వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో ఉపాధి కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనిచేసిన 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలన్నారు. పనిచేసి ఐదువారాలైనా నేటికీ వేతనాలు చెల్లించకపోవడం తగదన్నారు. రెండు పూటల పని రద్దు చేయాలని, 40శాతం సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, పట్టణాల్లోనూ ఉపాధి పనులు కల్పించాలని, 100 రోజులు పూర్తిచేసిన కుటుంబానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం పని చూపాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చోడిశెట్టి కృష్ణ, పొట్లకాయల కృష్ణ, ఎం.జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం నూతనంగా తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన డి. సుగుణను గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి సంబంధించిన రెవెన్యూ సమస్యలు ఉంటే నేరుగా నా దష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రౌతు పండు, కర్రి శివరామకష్ణ, సహాయ కార్యదర్శులు అల్లాడి సింహాచలం, గంధం బాబురావు, అమర రాజా, పడాల వీరభద్రరావు తదిరులు పాల్గొన్నారు .

సెబ్ సిబ్బందికి కమిషనర్ అభినందన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో సంచలనం సృష్టించిన నకిలీ లేబుల్స్ కేసును చేధించిన సెబ్ సిబ్బందిని సెబ్ కమిషనర్ అభినందించారు. ఈ మేరకు ఆయన పంపిన ప్రశంశాపత్రాలు సెబ్ ఎఎస్‌పి జి.ప్రేమ్‌కాజల్ సోమవారం సిబ్బందికి అందించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది మే 29న యానాం నుంచి కాకినాడకు అక్రమంగా తరలించిన మద్యాన్ని కాకినాడ రూరల్‌లోని వాకలపూడిలోని శ్రీనివాస నగర్‌లో ఓ ఇంట్లో భద్రపరిచారు. వీటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అనుమతించిన నకిలీ లేబెల్స్ అంటించి అక్రమంగా అమ్మకాలు చేపట్టారు. సెజ్ అధికారులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఈ గుట్టు విప్పారు. వేర్వేరు బ్రాండ్‌లకు చెందిన నకిలీ లేబుల్స్, 5 సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. 15 మంది నిందితులను గుర్తించారు. 13 మందిని అరెస్టు చేశారు. కేసును చేధించిన సెబ్ ఎస్‌పి సిహెచ్.అజయ్‌కుమార్‌సింగ్, సెబ్ సిఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్ఐలు జె.విజయ్‌కుమార్, ఆర్.దొరబాబు, సిబ్బంది ఇ.ప్రసాద్, జివి.రమణ, కె.నవీన్‌లను అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు.

ఆర్‌డిఒ కార్యాలయం ఎఒగా పద్మజ

ప్రజాశక్తి - పెద్దాపురం



స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎఒగా కె.పద్మజ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రత్తిపాడు డిటిగా విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై ఆర్‌డిఒ కార్యాలయం ఎఒగా వచ్చారు. ఇప్పటి వరకు ఎఒగా బాధ్యతలు నిర్వహించిన సరస్వతి అనపర్తికి తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు.

సునయనకి పలువురి అభినందన

ప్రజాశక్తి - కాకినాడ

చదువులతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న కాకినాడ ప్రతాప్‌నగర్‌లో నివశిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శివప్రసాద్ కుమార్తె పిఎస్ఆర్ఎస్.దీప్తి సునయను పలువురు అభినందించారు. ఇప్పటికే సునయన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో పలు పతకాలు సాధించింది. తాజాగా కాకినాడ డిఎస్ఎ స్టేడియంలో జరిగిన పెంటథ్లాన్‌లో సైతం విజేతగా నిలిచింది. ఈ నెల 24, 25 వ తేదీల్లో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి పెంటథ్లాన్ పోటీల్లో బైథేల్, ట్రైథేల్ విభాగాల్లో దీప్తి సునయనకు రజత పతకాలు దక్కాయి. దాంతో ఆమె నేరుగా జాతీయ క్రీడలకు అర్హత సాధించింది. సునయన ఆదిత్యా విద్యాసంస్థల్లో ఇంటర్ చదువుతోంది. పదోతరగతిలో 90 శాతం పైగా మార్కులు సాధించింది.

యానాం వార్తలు

జెవివిలో సభ్యత్వం తీసుకోవాలి

జెవివిలో ప్రతి ఒక్కరూ చేరాలని, 2023 సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జెవివి గౌరవాధ్యక్షులు దాట్ల దేవదానంరాజు తెలిపారు. సోమవారం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో ఆర్ఎఒ మునిస్వామి చేతుల మీదుగా జెవివి సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం యానాంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూలై నెలలో కమిటీ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కెవివి.సత్యనారాయణ, అధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు, ఉపాధ్యక్షుడు కాశీ జానకి రాముడు, ఎస్‌పి.రఘునాయుగం తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

2023 - 24 విద్యా సంవత్సరానికి సంబంధించి స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కళాశాలలో మెకానిక్, మోటార్ వెహికల్, వైర్‌మెన్, ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతినెల రూ.వేయి స్టయిఫండ్, రూ.వేయి మెరిట్ స్కాలర్‌షిప్, ఉచిత భోజనం, యూనిఫామ్ విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అప్రెంటీస్ అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు కళాశాలను సంప్రదించాలన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహనా ర్యాలీ

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణా దినోత్సవం సందర్భంగా యానాం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగంచడం వల్ల కలిగే అనర్థాలపై పోలీసులు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మత్తులో జీవితం మాకొద్దు బాబోయ్ అంటూ విద్యార్థులు,పోలీసులు యానాం పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ఆర్ఎఒ మునిస్వామి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి.రఘునాయిగం, సిఐ షణ్ముగం, ఎస్ఐలు నూకరాజు, వీరభద్ర స్వామి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో...

ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ అధ్యక్షతన గిరియంపేట హైస్కూల్‌లో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దంగేటి త్రిమూర్తులు, ఎస్ఐ శ్రీనివాసులు, ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం, వినాయకరావు, చైల్డ్ లైన్ సిబ్బంది జివివిఎస్. తాతారావు, కె.దేవిశ్రీదేవి, హెచ్.నూకరత్నం, ఎన్.విజయలక్ష్మి, ఎం.గీత పాల్గొన్నారు.

మేజర్ డ్రెయిన్లలో పూడిక తొలగింపు

సామర్లకోట రూరల్ : సామర్లకోట పట్టణం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కాకినాడ వైపు వెళ్లే రైల్వే గేటు వరకూ ఉన్న మేజర్ డ్రెయిన్ అవుట్ లెట్ కాలువలో పూడిక తొలగింపు పనులు సోమవారం ప్రారంభించారు. ఈ పనుల కారణంగా రైలు గేటు వెంబడి రాక పోకలు సాగించే ప్రయాణీకులు, రైతులు ఇబ్బంది పడ్డారు. పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఇటీవల ఈ మేజర్ డ్రెయిన్‌ను పరిశీలించారు. పూడికలు తొలగింపు పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, కమిషనర్ జె.రామారావు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ పిచ్చుక శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ పనుల కారణంగా రైలు గేటు వెంబడి రాకపోకలు నిలిపి వేశారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కాకినాడ కువెల్లే ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్ది విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్ఎం ఎస్.దేవప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఇఒలు, పిఎంసి చైర్మన్ నాగసూర్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం ఎఒగా సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం



పెద్దాపురం ఎంపిడిఒ కార్యాలయం ఎఒగా ఎం.సత్యనారాయణమూర్తి సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బిక్కవోలు పిఆర్ఐ సబ్ డివిజన్ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై ఎఒగా వచ్చారు. ఇప్పటివరకు ఎఒగా విధులు నిర్వహించిన వి.శ్రీనివాస్ అనకాపల్లి జిల్లా నక్కపల్లి ఎంపిడిఒగా ఉద్యోగోన్నతిపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎఒ సత్యనారాయణమూర్తి ఎంపిడిఒ అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.